3 లో..



## హాలియాలో ‘ హస్తం’ జోరు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



### మునుగోడు, దేవరకొండ ప్రజల

# ఆశలు గల్లంతు..

- సాగునీటి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాటలను ఖాతరు చేయని ఇంజనీర్లు
- దిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు కృష్ణ నీటి కరువు
- కలగానే మిగిలిపోనున్న చర్లగూడెం, అనుబంధ ప్రాజెక్ట్ లు
- 440 మీటర్ల ఎత్తుకు మహబూబ్నగర్ ఈఎంసి ఆమోదం
- 437 మీటర్ల ఎత్తులో ఎద్దుల, వట్టెం రిజర్వాయర్ ల పూర్తి
- డిండి లిఫ్ట్ కు నీరు రావాలంటే 437 మీటర్ల ఎత్తులో నే కాలువలు ఉండాలి
- మహబూబ్నగర్ జిల్లా ఇంజనీర్ల నిర్ణయంతో రోజుకు అర టీఎంసీ నీటి తరలింపుకే అవకాశం



సంస్థాన్ నారాయణపురం,
**ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) :**

పళ్లెంలో పాయసం పెట్టి కొంగను తాగమనట్లుగా.. ఇంజనీర్ల నిర్ణయం ప్రజలకు శాపంగా మారనున్నది. దశాబ్దాలుగా సాగు తాగునీటి కోసం తహతహలాడుతున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజల ఆశలు అడియాశలుగానే మారిపోనున్నాయి. ప్రభుత్వాల మాటలకు అధికారుల చేతలకు పొంతన ఉండదని మరో మారు రుజు వయింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా నాయకులు మాటలు చెప్పడం తప్ప చేతలు చేయరని స్పష్టమవుతున్నది.

2 లో..

7



2 లో..

## సిఎం తీరు వీధి రౌడీలా ఉంది

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణం లోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

### జాప్యం లేకుండా భూభారతి

# దరఖాస్తులు పరిష్కరించాలి..!

**ప్రభుత్వ భూములను పరిరక్షించాలి - జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్**



13 లో..

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



# సిఎం తీరు వీధి రౌడీలా ఉంది

## కేసీఆర్ లేకపోతే సీఎం అయ్యేవాడివా

### – మాజీ ఎంపి బడుగుల ఆగ్రహం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణం లోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎన్నికల సమన్వయకర్త బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బుధవారం మిర్యాలగూడలో జరిగిన కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్ రెడ్డి భాస్కర్ రావు పై అసత్య ఆరోపణలు చేయడం పట్ల లింగయ్య యాదవ్ మంది పడ్డారు.రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే ఒక హుందాతనం ఉండాలి కానీ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆయన ఒక వీధి రౌడీలా, అరాచక శక్తుల్లావ్యవహరిస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి, బాధ్యతాయుతమైన విమర్శలు చేయాల్సింది పోయి,వ్యక్తిగత దూషణ లకు దిగడం హేయమైన చర్య అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలుసహజమని, కానీ ఒక సీనియర్ నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమనిమండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రగల్భాలు పలుకుతున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలు భాస్కర్ రావు చేసిన సేవలను మర్చిపోలేదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి వాడే భాష ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని, వెంటనే భాస్కర్ రావుకుబహిరంగ క్షమాపణ చెప్పాలని బడుగుల లింగయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన స్థాయిని మరచి తెలంగాణ సాధకుడు కెసిఆర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం, దూషించడం సరికాదన్నారు.కెసిఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకపోతే, ఈరోజు నువ్వు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే వాడివా అని ప్రశ్నించాడు. కెసిఆర్ రాష్ట్రం తెచ్చి పెట్టకపోతే నువ్వు ఇప్పటికీ ఆంధ్ర పాలకుల దగ్గర గులాంగిరి చేస్తూ, వారి కాళ్ళు మొక్కేవాడివని ఏద్దేవా చేశారు. అప్పట్లో తెలంగాణ వాదాన్ని అణచివేసిన నువ్వు, ఈరోజు తెలంగాణ ప్రదాతను విమర్శించడం సిగ్గుచేటన్నారు. సీఎం చరిత్ర ఏంటో రెండు రాష్ట్రాల ప్రజలకు బాగా తెలుసు. నక్క జిత్తులతో, అడ్డదారుల్లో రాజకీయం చేయడం సీఎం అలవాటని,ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలుకెళ్లిన రేవంత్ రెడ్డి నీతి నిజాయితీ గురించి నీవా మాట్లాడేదన్నారు. నీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మిర్యాలగూడలో సాగవన్నారు.ముఖ్యమంత్రి పదవి వచ్చింది కదా అని అహంకారంతో ఊగిపోవద్దు. పదవులు వస్తుంటాయి,పోతుంటాయి కానీ వ్యక్తిత్వం ముఖ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత కక్ష సాధింపులకు దిగడం నీ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.నేను చేసిన అభివృద్ధి ఏంటో ఈ నియోజకవర్గంలోని ప్రతి గడపకు తెలుసన్నారు. నీలాగా మాటలతో కోటలు కట్టడం మాకు రాదని,



చేతల్లో చూపించాం కాబట్టే ప్రజలు మా వెన్నంటి ఉన్నారు అన్నారు. ఇకనైనా అబద్ధాలు మానుకో, లేదంటే నీ పతనం తప్పదు అని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులుఅన్నభిమోజు నాగార్జున చారి, యువనేత సిద్దార్ధ, దుర్గంపూడి నారాయణ రెడ్డి, వీరకోటి రెడ్డి, బైరం సంపత్, కట్టా మల్లేష్ గౌడ్, ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు, దేవరకొండ ప్రజల ఆశలు గల్లంతు..

**సాగునీటి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాటలను ఖాతరు చేయని ఇంజనీర్లు**

**దిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు కృష్ణ నీటి కరువు**

**కలగానే మిగిలిపోనున్న చర్లగూడెం,**

**అనుబంధ ప్రాజెక్ట్ లు**

**440 మీటర్ల ఎత్తుకు మహబూబ్నగర్**

**ఈఎంసి ఆమోదం**

**437 మీటర్ల ఎత్తులో ఎద్దుల, వట్టెం రిజర్వాయర్ ల పూర్తి**

**డిండి లిఫ్ట్ కు నీరు రావాలంటే 437 మీటర్ల ఎత్తులో నే కాలువలు ఉండాలి**

**మహబూబ్నగర్ జిల్లా ఇంజనీర్ల నిర్ణయంతో రోజుకు అర టీఎంసీ నీటి తరలింపుకే అవకాశం**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) : పళ్లెంలో పాయసం పెట్టి కొంగను తాగమనట్లుగా.. ఇంజనీర్ల నిర్ణయం ప్రజలకు శాపంగా మారనున్నది. దశాబ్దాలుగా సాగు తాగునీటి కోసం తహతహలాడుతున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజల ఆశలు అడియాశలుగానే మారిపోనున్నాయి. ప్రభుత్వాల మాటలకు అధికారుల చేతలకు పొంతన ఉండదని మరో మారు రుజువయింది. ఎన్ని ప్రభుత్వాలు మారిన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా నాయకులు మాటలు చెప్పడం తప్ప చేతలు చేయరని స్పష్టమవుతున్నది. అలాంటి సంఘటనే ఇప్పుడు శ్రీశైలం నీటి నీ వెనుకబడిన ప్రాంతాలకు తరలించే దిండి ప్రాజెక్టు విషయంలో స్పష్టమవుతున్నది. ముఖ్యమంత్రి మొదలు నల్లగొండ జిల్లాకు చెందిన సాగునీటి ప్రాజెక్టుల మంత్రి, రోడ్ల భవనాల మంత్రు లు పలుమార్లు కృష్ణ నీటితో దేవరకొండ మునుగోడు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మారిపోతున్నాయి. స్వయంగా సాగునీటి శాఖలో ఇంజనీర్ల బృందం ముఖ్యమంత్రి మంత్రుల మాటలను ఖాతరు చేయకుండా నిర్ణయించడంమే ఇందుకు నిదర్శనంగా మారింది. శ్రీశైలం వద్ద కృష్ణ నది నుంచి సాగునీరు వస్తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల ప్రజల ఆశలను మహబూబ్నగర్ జిల్లా నీటి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, ప్రాజెక్ట్ డిజైన్ల చీఫ్ ఇంజనీర్ లు తప్పుడు ప్రతిపాదనకు అక్కడి ఈఎంసి ఇంజనీర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శ్రీశైలం వద్ద కృష్ణ నీటిని మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలలో సాగునీటి కోసం రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీటిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా 437 మీటర్ల ఎత్తులో ఎదుల రిజర్వాయర్, వట్టెం రిజర్వాయర్లను కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేశారు. కానీ అక్కడి నుంచి డిండి లోకి వచ్చే కాలువ ఎత్తును ముందుగా నిర్ణయించిన 437 మీటర్ల ఎత్తుకు బదులు మరో మూడు మీటర్లు ఎత్తు పెంచి 440 గా మహబూబ్నగర్ జిల్లా ప్రాజెక్టుల ఈఎన్సీ ఇంజనీర్ జనవరి 31న రిటైర్మెంట్ అవుతూ ఫైల్ పై సంతకం చేసినట్లుగా తెలుస్తుంది. దీనితో రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించడానికి చేసిన ప్రయత్నాలకు ఇంజనీర్ల నిర్ణయం తీవ్ర విఘాతం కలిగించినట్లుగా స్పష్టమవుతున్నది. మహబూబ్నగర్ జిల్లా ఇంజనీర్ల బృందం నిర్ణయంతో రోజుకు కేవలం అర టీఎంసీ నీటిని మాత్రమే శ్రీశైలం నుంచి తరలించే అవకాశం ఏర్పడింది. మహబూబ్నగర్ జిల్లా ఇంజనీర్లు నిర్ణయించిన ప్రకారం మునుగోడు, దేవరకొండ, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు రాకుండా తీవ్ర నిరాశను మిగిల్చారు. ఎన్నో దశాబ్దాలుగా సాగునీటి కోసం అలమటిస్తున్న మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆశలను శాశ్వతంగా మర్చిపోవాల్సిందేనని సాగునీటి ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఎండిపోనున్న మునుగోడు ప్రాజెక్టులు..

కృష్ణ నది లోని వరద నీటిని ప్రతి సంవత్సరం 60 రోజులపాటు తరలించి ప్రాజెక్టులను చెరువులను నింపడానికి గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించి చర్లగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నిధుల కేటాయించి అనుబంధ ప్రాజెక్టులను నిర్మాణాలు చేపట్టారు. కానీ శాశ్వతంగా ఎక్కడి నుంచి నీటిని తీసుకురావాలనేది నిర్ణయించలేకపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహబూబ్నగర్ జిల్లాకే చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ఎమ్మెల్యేలను ఒప్పించి ఏదుల వద్ద, వట్టెంల వద్ద ప్రాజెక్టుల ప్రాజెక్టులను నిర్మించి అక్కడి నుంచి దిండికి నీటిని తరలించడానికి నిర్ణయించారు. నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేయిస్తున్నారు. కానీ ఆ నీటిని దిండి ప్రాజెక్టుకు తరలించడానికి మహబూబ్నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు ప్రజలు ఒత్తిడి చేశారనే సాకుతో ఆ జిల్లా ఇంజనీర్ల బృందం 440 మీటర్ల ఎత్తులో నీటిని తరలించాలని నిర్ణయించడంతో మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం ప్రజల ఆశలు గల్లంతయిపోయాయి.

437 మీటర్ల ఎత్తు ఉంటేనే నీళ్లు వస్తాయి: రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి 437 మీటర్ల ఎత్తు నుంచి మాత్రమే డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించడం సాధ్యమవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేస్తున్నారు.

## పోరాటమే శరణ్యం: సిపిఎం

ప్రభుత్వాల మాటలు నమ్మి ప్రాజెక్టులు వస్తాయి అనుకోవడం అబద్ధమని సిపిఎం నేతలు ప్రజలకు సూచించారు. మునుగోడు నియోజకవర్గానికి సాగునీటిని తీసుకువచ్చే విషయంలో ప్రభుత్వాలు అన్ని మాటలు తప్పుతున్నాయి అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా కాకుండా ఇంజనీర్ల బృందం ఈ ప్రాంతానికి నీటిని రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యమించాలని ప్రాజెక్టులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టవద్దని కోరారు. సాగునీటి సాధన కోసం ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ప్రజలు ఏకతాటి పైకి రావాలని కోరారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తానే అభివృద్ధి సాధ్యమవుతుంది

మంత్రి ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

14 వ వార్డు అభ్యర్థి కందుల కోటేశ్వరరావు





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ 14 వ వార్డు అభ్యర్థి కందుల కోటేశ్వరరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డ్ లో గురువారం విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, ఓటు వేసి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, ప్రజలు ఈసారి తనకు మద్దతు తెలపాలని కోరారు. అవార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరు: 19వ వార్డులో కోల్లా కోటిరెడ్డి ప్రచార పర్వం

**హస్తం గుర్తుకే ఓటెయ్యండి: కోల్లా కోటిరెడ్డి**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోల్లా కోటిరెడ్డి తన ఎన్నికల కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యమని, హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లకు విన్నవించారు.



# హాలియాలో 'హస్తం' జోరు

**- 7వ వార్డు లో చింతల చంద్రారెడ్డి ముమ్మర ప్రచారం**

**- అభివృద్ధే లక్ష్యంగా ముందుకూ.,.**

**- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**

**హాలియా,ఫిబ్రవరి5(ప్రజా జ్యోతి)**









హాలియా మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకుంది. 7వ వార్డు అభ్యర్థిగా బరిలో ఉన్న చింతల చంద్రారెడ్డి తన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. హస్తం గుర్తుకే తమ మద్దతు అంటూ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తూ జననీరాజనం పడుతున్నారు.

## ప్రజా క్షేత్రంలో అనూహ్య స్పందన

నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టా సుఖాలు పాలు పంచుకునే చింతల చంద్రారెడ్డికి మహిళలు యువత వృద్ధులు నుంచి విశేష స్పందన లభిస్తుంది. గురువారం వార్డు లో గడప గడపకు ప్రచారంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. సేవే లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వంపై ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధే ప్రధాన ఎజెండా...

ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తన ప్రధాన లక్ష్యాలను ప్రజల ముందు ఉంచారు. వార్డు లో ప్రధానంగా అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించడం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తానని పేదలు సామాజిక వర్గాల వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అర్హత ఉండి కూడా రేషన్ కార్డులు రాని అర్హులైనవారికి రేషన్ కార్డు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వార్డు పరిధిలో ఉన్న ప్రధాన సమస్య మేజర్ పంట కాలువ సమస్యను సీసీతో మరమ్మత్తులు చేయించి నీరు నిల్వ లేకుండా చేయిస్తానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..గతంలో తాను చేసిన సేవలను గుర్తించి ఫిబ్రవరి 11 న జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి చంద్రారెడ్డి, పులిమామిడి సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి,అలుగుల వెంకటరెడ్డి కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,గడ్డం రమణయ్య,యేసు రాజు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు ప్రగతికి ఓటేయండి: తుమ్మలపల్లి అజంతా భాస్కర్ రావు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 19వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి తుమ్మలపల్లి అజంతా భాస్కర్ రావు గురువారం వార్డులో ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ వార్డులో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఓటర్లకు విన్నవించారు.



# హస్తం గుర్తుకే ఓటేయండి

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలి**

**మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ వైస్ చైర్మన్ ఎం.ఏ. జబ్బార్**

కోదాడ టౌన్,ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేహా నాజ్ విజయాన్ని కాంక్షిస్తూ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ వైస్ చైర్మన్ ఎం.ఏ. జబ్బార్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. వార్డు సమగ్ర అభివృద్ధి కోసం నేహా నాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# మోరీగాడి భాగ్యలక్ష్మిని గెలిపించండి

**కల్లూరి మల్లేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**

**ఆలేరు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపాలిటీ. ఎన్నికల్లో సిపిఐ ఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ ని గెలిపించాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి కోరారు. పట్టణంలోని బుడగ జంగాల కాలనీ మహాలక్ష్మి రైస్ మిల్ ద్వారక నగర్ లో గురువారం నాడు ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ . కమ్యూనిస్టులు ఒక్కరు ఉన్న 100 మందితో సమానం అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారు ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించుకోవడం వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పాలకవర్గంలో ప్రజా గొంతుకగా పనిచేస్తారని అలా కాకుండా డబ్బుతో మందుతో రాజకీయాలకు ప్రలోభాలకు లోనైతే వార్డులో ఉన్న సమస్యలు పరిష్కారం కావన్నారు. ఐదు సంవత్సరాలపాటు ప్రజలు నాయకులను ఎన్ని కష్టాలు వచ్చినా భరించవలసి వస్తుందన్నారు. గత పాలకవర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలిపోయాయని ఆలేరు పట్టణంలో మురుగు కాలువల నిర్మాణం సీసీ రోడ్డు నిర్మాణం కమ్యూనిటీ హాల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గం విఫలమైందని ఐదు సంవత్సరాల కాలంలో కనీసం చెత్త డంపింగ్ యార్డ్ ను సైతం ఏర్పాటు చేసుకోవాలని దీన వ్యవస్థలో మున్సిపల్ వర్గం ఐదేళ్ల పాలన గడిచిపోయిందని అన్నారు. రాబోయే పాలవర్గంలో కమ్యూనిస్టులు ఒక్కరైనా గెలిపిస్తే మున్సిపాలిటీ నిధులను దోచుకోకుండా కాపలా ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పాలకవర్గాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి జరుగుతుందన్నారు. నాల్గవ వార్డులో గతంలో గెలిచినవారు వార్డును గాలికి వదిలేసిన విషయం మీకు తెలిసింది అన్నారు.



పోటీలో ఉన్న మరో వ్యక్తి డబ్బులతో ప్రజల కొనేసి గెలవాలని చూస్తున్నప్పటికీ అధికార పార్టీ అండదండలు లేకపోవడంతో అభివృద్ధి జరగదని ప్రజలు తెలుసుకోవాలన్నారు సిపిఐ ఎం కాంగ్రెస్ స్నేహ పూర్వక పోటీలో భాగంగా మొరిగాడి భాగ్య లక్ష్మి అజయ్ పార్టీలు మారకుండా నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా నిలబడే కుటుంబం నుండి వచ్చిన అభ్యర్థిని ప్రజల ఆదరిస్తారని నమ్మకం మాకు ఉందన్నారు మూడో వార్డులో పోటీ చేసినప్పటికీ. కాంగ్రెస్ అభ్యర్థి సందుల సురేష్ గెలుపు కోసం పోటీ నుండి విరమించుకున్నట్లు చెప్పారు. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో సరైన అభ్యర్థి అంటూ భాగ్యలక్ష్మిని ప్రజల ఆదరించడం పట్ల నాలుగవ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ ,మోరీగాడి రమేష్ ,జూకంటి పౌలు ,వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్ ,చెన్న రాజేష్ ,ఘనగాని మల్లేష్ ,బొప్పిడి యాదగిరి,వడ్డేమాన్ బాలరాజు ,మోరిగాడి అజయ్ మోరిగాడి భాగ్యలక్ష్మి, మొరిగాడి పుష్ప ,మద్దెల కుమార్, యాసారపు ప్రసాద్ ,మొరిగాడి అంజయ్య, గొడుగు దాసు ,మోరిగాడి అనిత ,శ్రీమాన్ బాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం**

**హనుమా నాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించండి**

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ 7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి హనుమానాయక్ గెలుపును కాంక్షిస్తూ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ గురువారం అవార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను



హనుమానాయక్ కు ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా కోరారు. అదేవిధంగా పట్టణంలోని 26వ వార్డు అభ్యర్థి కుక్కడపు సువర్ణాదేవి,వెంకటేశ్వర్లు గెలుపును కోరుతూ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాక్షేమమే విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి హనుమానాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టణం, వార్డు అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## 28వ,వార్డు బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుమ్ముల సరిత,మల్లేష్ కారు గుర్తు సీరియల్ నెంబర్ 1పై ఓట్లు వేసి గెలిపించండి .

**భువనగిరి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,మున్సిపాలిటీ 28వ వార్డు,బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి,నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆశీర్వాదం తో,కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాను.గతం లో మా ఎమ్మెల్యే,28వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసారని



గుర్తు చేశారు.ఇంకా వార్డులో,ఏమైనా మిగులు పనులు ఉంటే గెలిచిన వెంటనే పూర్తి చేస్తానని అన్నారు. కావున ఓటరు మహాశయులు ఆశీర్వదించి కారు గుర్తు సీరియల్ నెంబర్ 1పై ఓట్లు వేసి ఒక్కసారి గెలిపించాలని కోరారు.. వార్డు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల ఇంచార్జ్ డా,ర్యాకల శ్రీనివాస్,నాయకులు అద్నాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలో ను రాణించాలి ..డిఇఓ సత్యనారాయణ

**ఆలేరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలోను రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సూచించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలేరు నియోజకవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు సాధన చేసే జాతీయ స్థాయి క్రీడ కారులుగా ఎదగాలని మొబైల్స్ ఫోన్లకు దూరంగా ఉండాలని క్రీడలను వృత్తిగా ఎన్నుకొని ముందుకు




సాగాలని కోరారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలు రెండు మున్సిపాలిటీకి సంబంధించిన దాదాపు 650 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ , మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, గడసంతుల మధుసూదన్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

# ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**– మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి5(ప్రజా జ్యోతి)**

ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని ఎన్నికల నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హాలియా మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం కొత్తపల్లి రైతు వేదికలో పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.రమేష్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని తప్పిదాలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వహించాలని పోలింగ్ కేంద్రంలో క్రమశిక్షణ పాటించాలని ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో పిఓలు,ఏపీవోలు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## 8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి తాహెరా షేక్ మజర్ పాషా,రోటి మేకర్ గుర్తు సీరియల్ నెంబర్ 4,పై ఓట్లు వేసి గెలిపించండి





**భువనగిరి,జనవరి 5సామాజిక (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గా తాహెరా,షేక్ మజర్ పాషా (బబ్లు) రోటి మేకర్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తాహేరశేక్ మాట్లాడుతు,వార్డు పెద్దలు,ఓటర్లు యువత ప్రజలందరి,సహకారంతోఎ న్నికల్లో, నిలబడ్డానని ,టీడీపీ పార్టీ,నుండి రాజకీయాలు మొదలు పెట్టి అందరి కష్ట సుఖాలలో పాలు పంచుకుని ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి పనిచేసి వ్యక్తిని అని అన్నారు.8వ వార్డు ప్రజలు అందరూ సహకరించి, ఒక్కసారి అవకాశం ఇచ్చి రోటీ మేకర్ సీరియల్ నెంబర్ 4పై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని,8వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని అన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాం

### – మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

**హాలియా,ఫిబ్రవరి05(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గురువారం 8వ వార్డు అభ్యర్థి గౌహర్ జబీన్ మజహర్ గెలుపు కోసం 8 వార్డులో ఇంటింటికి ముమ్మర ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.వార్డులో సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌహర్ జబీన్ మజహర్ మునిసిపాలిటి ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో కాకునూరి నారాయణ గౌడ్, పెంకీస్ పాపిరెడ్డి,నేర్మటి వెంకట రెడ్డి ,పాండు నాయక్,కోటా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ను వేధిస్తే.. ప్రజలే బుద్ధి చెబుతారు

**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో క్యాలెండర్ ఆవిష్కరణ**

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శ



**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర రావును ఫోన్ టాపింగ్ పేరుతో వేధించడం మానుకోవాలని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదవ్ గౌడ్ విమర్శించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్, డైరీ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను సాధించిన ఉద్యమ నేత కెసిఆర్ ను ఫోన్ టాపింగ్ కేసులో ఇరికించి నోటీసులు ఇప్పిస్తున్నారని విమర్శించారు. చిల్లర కేసులలో కెసిఆర్ ని ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో, రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మునిసిపల్ ఎన్నికల్లో ప్రజల మైండ్ డైవర్ట్ చేయడానికి కేసీఆర్ కు నోటీసులు అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గ్రామాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి రాములు, తెలంగాణ భిక్షం, లారీ బిక్షం, సిద్ధగోని శ్రీనివాస్, చిరంజీవి, పొట్ట నరసింహ, ఉప్పల ఆంజనేయులు, గుండు లింగన్న, పాలకూరల గిరి గౌడ్, పాలకూర సతీష్ గౌడ్, వెంకటేష్, మల్లేష్, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు రివ్యూ మీటింగ్



**ఆలేరు ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు గురువారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 16 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయన్నారు. అందులో రెండు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. 8 ఇండ్లు స్లాబు వరకు పూర్తి చేశామన్నారు. రెండు ఇండ్లు నిర్మాణం స్లాబ్లివర్ వరకు నిర్మాణం జరిగిందన్నారు. నాలుగు ఇండ్లు బిస్మేట్ వరకు నిర్మాణం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు హౌసింగ్ ఏఈ జ్యోతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



**ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక హరీష్**

**ఆలేరు ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక హరీష్ ల కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గురువారం గడపగడప ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. వార్డులో యువత అత్యధికంగా ఉన్నారన్నారు వారికి నన్ను గెలిపించినట్లైతే ఉపాధి కల్పిస్తామన్నారు. చదువుకున్న విద్యావంతురాలకు పట్టం కట్టాలన్నారు. వార్డులో తిరుగుతుంటే అనేక సమస్యలు ఓటర్లు చెబుతున్నానన్నారు. గెలిపించినట్లయితే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నీలపల్లి కవిత, సరబూ సంతోష్, విజయ, సుమలత, పద్మ ,ప్రవళిక, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# వేప చెట్లు ఎండిపోతుండటంతో ప్రజల్లో ఆందోళన

**కొత్త వైరస్ వచ్చిందన్న అపోహలు -- నిపుణుల వివరణ అవసరం**



మోత్కూర్ ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ఇటీవల గ్రామాలు, పట్టణ పరిసరాల్లో వేప చెట్లు అకస్మాత్తుగా ఎండిపోతుండటం ప్రజల్లో ఆందోళనకు గురి చేస్తోంది. ఎప్పుడూ పచ్చగా కనిపించే వేప చెట్లు ఆకులు రాలిపోతూ, కొమ్మలు ఎండిపోవడంతో దీనికి కారణం ఏమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రజలు దీనిని కొత్త వైరస్ ప్రభావమని భావిస్తూ భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఒకేసారి పలుచోట్ల వేప చెట్లు నశించడాన్ని గమనించిన ప్రజలు, కరోనా తరహాలో మరో కొత్త వైరస్ ప్రకృతిపై ప్రభావం చూపుతోందేమోనని చర్చించుకుంటున్నారు. అయితే వ్యవసాయ నిపుణులు, అటవీ శాఖ అధికారులు ఈ విషయంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి పరిశీలన చేపట్టి, వేప చెట్ల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేలా అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలి

**58-59 జీవో ద్వారా సొంతింటి కల నెరవేరుస్తాం**

**నందికొండ లో ?అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**అమృత్ 2.0 తో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం**

**15 కోట్లతో రోడ్ల ఇంటర్నల్ రోడ్లు నిర్మిస్తాం**

**నందికొండ,హాలియా లో**

**12-12 వార్డులు గెలవబోతున్నాం**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి వెల్లడి**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో జిల్లా మంత్రి ఆదేశాలతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని నందికొండ హాలియా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు గురువారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అభివృద్ధి ప్రణాళికలను వివరించారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీల రూపురేఖలు మార్చేందుకు భారీ నిధులు కేటాయించినట్లు వెల్లడించారు,అమృత్ 2.0 పథకం ద్వారా 32 కోట్లతో నందికొండ మున్సిపాలిటీలో తాగునీటి సదుపాయాలు నిర్వహిస్తున్నామన్నారు, అలాగే రోడ్లు నిర్మాణం కోసం ఇప్పటికే 6 కోట్లతో రోడ్ల నిర్మాణం,మున్సిపాలిటీ పరిధిలో ఇంటర్నల్ రోడ్ల కోసం మరో 15 కోట్లు టెండర్లు పూర్తి చేసినట్లు తెలిపారు నందికొండ పట్టణ పరిధిలో మట్టి రోడ్డు కు తావు లేకుండా నిర్మించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టణ పరిధిలో 10 ఎకరాల ఆవరణలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే జీవో నెంబర్ 58,59 ద్వారా సొంతింటి కలను త్వరలోనే నెరవేరుస్తున్నామన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో జిల్లా మంత్రి ఆదేశాలతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని జయవీర్ రెడ్డి అన్నారు,స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి



డ్రైనేజీ,తాగునీరు,విద్యుత్ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నా మని పేర్కొన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తారని స్పష్టం చేశారు,?వార్డుల వారీగా అభ్యర్థులు ఇప్పటికే ప్రజల్లో ఉన్నారు ప్రభుత్వ పనితీరే తమను గెలిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు,ఈ సమావేశంలో జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 5, (ప్రజా జ్యోతి):**

సిద్దిపేట జిల్లా రాయప్రోలు మండలం రాంసాగర్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ గురువారం తుంగతుర్తి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు.ఈ మేరకు జిల్లా వైశ్య సంఘం ఉపాధ్యక్షులు. మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... ఇప్పటికే చాలాసార్లు ఈ రాష్ట్రం లో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్కడ కూడా నిందితులపై పోలీస్ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. అందుకే




తరుచు కొంతమంది పని కట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాలు పడుతున్నారని అన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా గాంధీవిగ్రహాన్నికాని ఇంకే జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేసేవారినైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పోలీసులకు ఆదేశాలిచ్చి మరోసారి జరుగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి శ్రీనివాస్,సుభాష్ గోపారపు సత్యనారా యణ మాశెట్టి వెంకన్న,గుండా శ్రీనివాస్,పాలారపు సంతోష్,తల్లాడ కేదారి,బిక్షం, శ్రీహరి,నారాయణ, శ్రీనివాస్,బుద్ధా వీరయ్య,తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వెల్మజాల గ్రామంలో పెద్దపులి సంచారం రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలి

గుండాల, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో పెద్దపులి సంచరించినట్లు ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. గ్రామానికి చెందిన జోలం పాండు అనే రైతు పొలంలో గురువారం మధ్యాహ్నం పెద్దపులి అడుగు జాడలను గుర్తించాడు.

అడుగు జాడలను గమనించిన రైతు వెంటనే ఫారెస్ట్ మరియు పోలీస్ అధికారులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఆ జాడలను పరిశీలించి అవి పెద్దపులి అడుగులేనని నిర్ధారించారు. పెద్దపులి గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్టు అధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఏ జంతువును వేటాడిన ఆనవాళ్లు లభించలేదని, పులి ఏ దిశగా వెళ్లిందన్న విషయంపై స్పష్టత లేదని అధికారులు వెల్లడించారు. రైతులు, గ్రామస్తులు పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# ఆరవ వార్డులో ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ఆరవ వార్డు పరిధిలోని రాంనగర్, పద్మనగర్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కర్నాటి వరలక్ష్మి నరసింహ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కర్నాటి అంజమ్మతో పాటు వేముల సుమన్ గౌడ్, కర్నాటి విగ్నేశ్వర్, కర్నాటి పాండు, గోలి యాదమ్మ, కళ్యాణి, గంజి వెంకటేశ్, రూప, చంద్రకళ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

## 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చేరుపల్లి ముత్యాలు

**హాలియా,ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి )**

తొమ్మిదవ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేరుపల్లి ముత్యాలు అన్నారు.గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట్లో ఓటు అడుగుతూ ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి అడిగి




తెలుసుకున్నారు.వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.వార్డు అభివృద్ధి జరగాలంటే అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా మట్టారెడ్డి, శేఖర్ రాజు,నరేందర్ రావు,గౌస్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...ఆశీర్వదించండి

### 10వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 5( ప్రజాజ్యోతి )**

మున్సిపాలిటీలోని 10వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేసి చూపిస్తానని ఒకసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 10వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్‌దే ఘన విజయం.. ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూరు ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజల్లో ఆ పార్టీపై నమ్మకం పూర్తిగా కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని



పేర్కొన్నారు. అందుకే ఈసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, సీపీఎం జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి చేడ చంద్రయ్య, సీపీఎం మండల కార్యదర్శి అన్నకు వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మున్సిపాలిటీలు అభివృద్ధి

### చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ) :**

మున్సిపాలిటీ ఎన్నికలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 1, 2, 3, 9, 10, 11, 12, 13, 19వ వార్డులలో



గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిబద్ధతతో అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రాబోయే మూడు సంవత్సరాలు చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ



వ్యవస్థ, విద్యుత్ సమస్య పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాలను ప్రత్యేక నిధుల ద్వారా ప్రజలకు అందిస్తామని తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్ల రాజశేఖర్ రెడ్డి, శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయం కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, బీసీసీబీ జిల్లా డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ తిరుపతి రవీందర్, గుండు మల్లయ్య, గంగాపురం నగేష్, దోనూరు జయపాల్ రెడ్డి, పాలడుగు వెంకటేశం, చింతల వెంకట్ రెడ్డి, పల్లం సత్యం, చెరుకు లింగస్వామి, దేప రమ్య రాజు, మొగుదాల రమేష్, పాక చిరంజీవి, పిల్లలమర్రి మధుసూదన్, కొసనం రాకేష్ రెడ్డి, సుర్వి నరసింహ, గోశిక వినయ్ కుమార్ తదితర నాయకులతో పాటు ఆయా వార్డుల ఇన్చార్జులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి..!

### ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### - జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

### కొత్తగూడెంలో క్షేత్రస్థాయి పరిశీలన

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**

భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించేందుకు తహసీల్దార్ లు, అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ శివారులోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. మిర్యాలగూడ మండలంలోని ప్రభుత్వ భూములు సేలింగ్ భూములపై తాహాసిల్దార్ శ్రీనివాసును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన తర్వాత తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములలో సాగు చేసుకుంటున్నా రైతులు, కౌలు రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఠాగూర్ రామకృష్ణ, గ్రామ పాలనాధికారి,



పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ పోలీస్.. సామాజిక 'సేవ'కుడు

## సేవా పతకం పొందిన హెడ్ కానిస్టేబుల్ బిక్కు నాయక్

## సహచరుడిని సన్మానించిన పోలీసులు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**



అతను పని చేసేది పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా..కానీ సామాజిక సేవలో ముందుంటాడు.. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాడు.. పేద విద్యార్థులకు తన సొంత డబ్బులతో సామాగ్రి పుస్తకాలు కొనిస్తాడు.. స్కూల్ బోన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తాడు.. సామాజిక రుగ్మతల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తాడు.. అతని సేవకు గాను ఇటీవల సేవా పతకం దక్కింది. సహచరుడికి పతకం దక్కడంతో గురువారం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో అధికారులు, సిబ్బంది ఘనంగా అతన్ని సత్కరించారు.మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ధనావత్ బిక్కు 1992 లో పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా జాయిన్ అయ్యి అప్పటి నుండి ఇప్పటి వరకు దాదాపు 34 ఏళ్లుగా పోలీస్ డిపార్ట్మెంట్ కు అశేష సేవలు అందిస్తూనే తనవంతు గా త్రిపురారం మండలం బుడ్డి తండా గ్రామాన్ని దత్తత తీసుకొని ఆ గ్రామం లోని యువత కు మార్గదర్శకునిగా ఉంటూ, 2011లో బుడ్డి తండా గ్రామస్తుల సహకారం తో సారా రహిత గ్రామం గా తీర్చిదిద్దాడు.1999 లో జన్మభూమి కార్యక్రమం ద్వారా జంకుతండా లోని స్కూల్ బిల్డింగ్ కట్టడం కొరకు ప్రజల సహకారంతో 10 వేలు కాంట్రిబ్యుషన్ కలెక్ట్ చేసినాడు.త్రిపురారం, నిడమానూర్ మండలా ల్లో వేసవి కాలం లో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి పేద ప్రజల దాహాన్ని తీర్చి ప్రజల మనసులను గెల్చుకొన్నాడు. చదువుకొనే పేద విద్యార్థులకు తన స్వంత డబ్బులతో టై, బెల్ట్ లు, ఆట వస్తువులు, వాటర్ ఫిల్టర్ ను బహుకరించడం జరిగింది.త్రిపురారం మండలశీ కు ఐఐటి, ఎన్ఐటి విద్యార్థులను తీసుకొని వచ్చి చదువు విలువ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు



ఏర్పాటు చేశాడు . 2013 లో త్రిపురారం మండలం లో ఇంకుడు గుంతల గురించి ప్రజలకు అవగాహన సదస్సులు కల్పించినాడు. తన విదులు ఎంతో నిబద్ధతతో సక్రమంగా నిర్వహిస్తూనే,వివిద రకాల సామాజిక సేవలు అందిస్తూ, ప్రజల మన్ననలను గెలుచుకొని, పోలీస్ డెపార్ట్మెంట్ కు మంచి పేరు తెచ్చాడు బిక్కు నాయక్.ఇటీవల భిక్కు కి సేవా పతకం రావడం తో 2 టౌన్ సి ఐ జె.సోమనర్సయ్య ఆధ్వర్యంలో బిక్కు నాయక్ ను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు బీ రాంబాబు, రమేష్, ఎ ఎస్ ఐ మట్టయ్య, హెడ్ కానిస్టేబుల్ బుచ్చిరెడ్డి, స్వర్ణనాయక్, యాదగిరిరెడ్డి,పోలీస్ కానిస్టేబుల్, హోం గార్డ్ లు పాల్గొన్నారు.

# చెస్ పోటీలో జిల్లా స్థాయికి ఎంపికైన వేదశ్రీ

**మునగాల ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ):-**

కోదాడలోని బాలుర పాఠశాలలో గురువారం నిర్వహించిన సీఎం కప్ చెస్ పోటీల నియోజకవర్గ స్థాయి విభాగంలో మునగాల ట్రినిటీ స్కూల్‌కు చెందిన విద్యార్థిని బంగారపు వేదశ్రీ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ప్రస్తుతం ఆమె ట్రినిటీ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతోంది. పోటీలలో పాల్గొన్న పలువురు విద్యార్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, వేదశ్రీ తన ఆలోచనా శక్తి, సహనం, వ్యూహాత్మక నైపుణ్యంతో ప్రతిభను చాటుకుని విజయం సాధించింది. చిన్న వయసులోనే చెస్‌పై ఆసక్తి పెంపొందించుకుని, క్రమంగా సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకోవడం ఆమె కృషికి నిదర్శనం. వేదశ్రీ సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దీన్ దయాల్ రమేష్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, పిడి ఎస్.కె. అన్వామ్, ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ జాకబ్ రాజు, కరస్పాండెంట్ వనజ మరియు ఉపాధ్యాయుల బృందం ఆమెను అభినందిస్తూ, జిల్లా స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.



# తెలంగాణా శబరిమల అనంతగిరి అయ్యప్ప సన్నిధిలో నాలుగో వార్షికోత్సవ వేడుకలు

**అనంతగిరి, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**

అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో 4 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, గణపతి హోమం, ఆలయం లో కొలువున్న అన్ని దేవతా మూర్తులకు అభిషేకం, అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది, కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, అ. భా. అ. దీ. ప్ర, సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, పందిరి వీరయ్య,కొండపల్లి కిషన్ రావు, దేగ కొండయ్య, కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, ఆశీర్వాదం, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, గోళ్ళ



పున్నయ్య,గరిడేపల్లి ఉపేందర్, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు



# పైపులైను లీకేజీ సమస్య తీర్చాలి

## మిషన్ భగీరథ డి ఈ పద్మావతికి సూచన

## గ్రామ సర్పంచ్ వద్ద శోభన్ బాబు



**ఆలేరు ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో వాటర్ ట్యాంకు సంబంధించిన గేట్ వారు రిపేరు కావడంతో వాటర్ లీకేజీ సమస్య వచ్చిందని కావున కొత్త పైపులైన్ వేయాలని మిషన్ భగీరథ డి ఈ పద్మావతికి గ్రామ సర్పంచ్ ఓట్ల శోభన్ బాబు విన్నవించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం వేసిన పైపులైను లీకేజీ అవుతుందని నీళ్లు వృధాగా పోతున్నాయని కొత్త పైపులైను వేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుప్రియ, మల్టీ పర్పస్ వర్కర్ సంజీవులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సూరపల్లి రాధిక రమేష్ గడపగడప ప్రచారం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 5 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సూరపల్లి రాధిక రమేష్ గడపగడపకు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తమ ప్రణాళికలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాధిక రమేష్ మాట్లాడుతూ, "ప్రజలే మా బలం, ప్రజాసేవే మా ధ్యేయం" అని తెలిపి, ఓటర్లు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆమె ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరు లో మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ దే



ఆలేరు ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి) ఆలేరు మున్సిపల్ కేంద్రంలో చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అందుకు 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 12 మంది అభ్యర్థులను గెలిపించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారని ప్రభుత్వ చేస్తున్న కృషివల్లే పీఠం దక్కించుకోబోతున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతున్నామన్నారు. ఆలేరు పట్టణంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ఆంజనేయ అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలే ప్రతి వార్డు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఆలేరు మున్సిపాలిటీ పట్టించుకో క పొగ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధి చాలా జరిగిందన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలన్నారు

# కూర్చున్న చోటే యూరియా బుక్ చేసుకునే అవకాశం యాప్ తో సాధ్యం

### - జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**



కూర్చున్న చోటు నుండే యూరియా బుక్ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫర్టిలైజర్ యూరియా యాప్ తో సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. గురువారం కలెక్టర్ మిర్యాలగూడ మండలం, కొత్తగూడెంకు ప్రభుత్వ భూములు పరిశీలన నిమిత్తం రాగా అక్కడ రైతులతో ఫర్టిలైజర్ యూరియా యాప్ గురించి ముఖాముఖి మాట్లాడారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆన్లైన్ లో తమకు ఓటిపి గురించి అవగాహన లేకపోవడం, ఓటిపి సకాలంలో నమోదుచేసుకోలేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్ని దుకాణాలలో యూరియాను అందుబాటులో ఉంచితే బాగుంటుందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ గుర్తించిన డీలర్ల వద్ద యూరియాను స్టాకు ఉంచడం జరిగిందని, యూరియా కోసం గతంలో లాగా రైతులు గంటల తరబడి ఫెర్టిలైజర్ దుకాణాల వద్ద నిలబడాల్సిన పనిలేదన్నారు. ఇంట్లో కూర్చున్న చోటు నుండి యూరియాను బుక్ చేసుకోవచ్చని, నిర్దేశించిన సమయంలో యూరియాను తీసుకోవచ్చని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 1.46లక్షల మంది రైతులు 6 లక్షల 1,137 బ్యాగుల యూరియాను కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులందరూ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంటతహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు

**కాంగ్రెస్ పార్టీ పట్ల స్పష్టమైన సానుకూల వాతావరణం**

**కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**అభివృద్ధికి కేరాఫ్ చిరునామా కాంగ్రెస్ పార్టీ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే పట్టణాల్లో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొస్తున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రూ. 13,600 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో 3 కోట్ల 17 లక్షల మందికి ప్రతి నెలా 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందిస్తున్నామని, ఇది మా ప్రభుత్వ ల్యాండ్‌మార్క్ -- గేమ్ ఛేంజర్ స్కీమ్ అని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద స్థాయిలో సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని చెప్పారు.

**పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కుటుంబ సభ్యులను చేర్చే అవకాశం కూడా కల్పించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎలాంటి పైరవీలు లేకుండా, రాజకీయాలు లేకుండా, పార్టీ భేదం లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మెరుగైన విద్య, వైద్య, మౌలిక వసతులు ప్రజలకు అందుతున్నాయని చెప్పారు. ఈ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల స్పష్టమైన సానుకూల వాతావరణం ఏర్పడిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల అభిప్రాయం చాలా స్పష్టమని, కాంగ్రెస్ తప్ప ఇతర పార్టీలకు ఓటేస్తే అది వృథా ఓటేనని, కాంగ్రెస్ కౌన్సిలర్లు, చైర్మన్‌లను గెలిపిస్తేనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పట్టణాలకు మరింత నిధులు, మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల అభిప్రాయం చాలా స్పష్టం కోదాడ, హుజూర్‌నగర్, నేర్యడ్ర మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ ఖాయమని, కోదాడలో 35కి 35 వార్డులు, హుజూర్‌నగర్‌లో 28కి 28 వార్డులు, నేరేడుచర్లలో 15కి 15 వార్డులు కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో -- 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, రూ.26 కోట్లతో కొత్త ఆసుపత్రి భవనం, సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య సదుపాయాలు, రూ.200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ఆధునిక బస్ స్టాండ్ ఱ బస్ డిపో, కోదాడ--హైదరాబాద్ ఏసీ బస్ షటిల్, బాలాజీనగర్‌లో రూ.50 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు.

**రైతులకు సన్న వడ్ల సాగు ప్రోత్సాహంగా క్వింటాలకు రూ. 500 బోనస్**

రైతులకు సన్న వడ్ల సాగు ప్రోత్సాహకంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తూ, రైతులకు మేలు చేస్తూనే ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన, ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తోందని, కుటుంబ పాలన నుంచి ప్రజా పాలన వైపు రాష్ట్రం ముందుకెళ్లిందని చెప్పారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, స్వచ్ఛందంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచాలని నిర్ణయించారని, ఫిబ్రవరి 11న ప్రతి ఓటరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. కౌన్సిలర్లు ఇచ్చే హామీల అమలు బాధ్యత నాదని, ఇటీవల మృతి చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టంగా హామీ ఇస్తున్నానని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే మా లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చింతకుంట్ల లక్ష్మారెడ్డి, వంగవీటి రామారావు, ఎస్.కె బషీర్, 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చంద్రావు, ఎడవెల్లి బాలిరెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ముసి శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవాది అనూష హత్యను ఖండిస్తూ న్యాయవాదుల నిరసన

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి):**

చేవెళ్ల బార్అసోసియేషన్ సభ్యురాలు, యువ మహిళా న్యాయవాది స్వప్న అమానుష హత్యను ఖండిస్తూ మిర్యాలగూడ బార్



అసోసియేషన్ తరుపున గురువారం న్యాయవా దులు విధులను బహిష్కరించి, నిరసన తెలియజేశారు. ఈ హత్య చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బార్ కౌన్సెల్ ను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వప్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని, వారి కుటుంబ సభ్యులందరికీ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తరుపున ప్రగడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, సుదర్శనం రాంబాబు, లింగంపల్లి అంజయ్య, కోడిద సత్యనారాయణ, కర్ణం లింగయ్య, ధూపాటి మట్టయ్య, నరసింహారావు, వేణుగోపాల్, శ్రీదేవి, అలుగుబెల్లి స్వరాజ్యం, రాయారపు భాస్కర్, శీలం వీరేంద్ర నాయుడు, కందిబండ శ్రీనివాస్, బాలు నాయక్, పెద ప్రమం కిరణ్, రంగారావు, మాతంగి సైదులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

చౌటుప్పల్, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి ) : ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 12, 20 తదితర వార్డులలో గురువారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు



ప్రవేశపెట్టి గెలిచిన తర్వాత సంక్షేమ పథకాలు తుంగలో తొక్కిందని అన్నారు. మళ్లీ ఆ పార్టీకి ఓటు వేయొద్దని మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించాలని కోరారు. తర్వాత రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి పరమేష్, అక్తర్ పాష, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, చౌటుప్పల పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపనగోని లక్ష్మణ్ గౌడ్, ఖయ్యూం పాషా, రాము మున్నేరు, జమాల్, ముసిర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధియే లక్ష్యం

### సంఘ బంధం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి ) :**

గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలో సంఘ బంధం భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించేందుకు సంఘ బంధం భవనాలు ఉపయోగపడతాయన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు, ఏపీఎం ఊరిపక్క యాదయ్య, సీసీ నరసింహ, ఉప సర్పంచ్ ఉప్పునూతల నరసింహ, మండల సమాఖ్య కమిటీ అధ్యక్షురాలు అలివేలు, కార్యదర్శి దీప, కోశాధికారి శంకరమ్మ, వార్డు సభ్యులతో పాటు గ్రామ సంఘ కమిటీ సభ్యులు, మహిళలు హాజరయ్యారు.

## సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా రంగ నరేష్ గౌడ్ ఎన్నిక

రాజాపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం పాము కుంట గ్రామ సర్పంచి రంగ నరేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన రాష్ట్ర గౌడ్ సర్పంచులు, ఉపసర్పంచ్ ల అభినందన సత్కార కార్యక్రమంలో ఈ ఎంపిక జరిగింది. పంజాల జైహింద్ గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల గౌడ కులానికి చెందిన రాష్ట్ర నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్యులు హాజరయ్యారు. బీసీ జాతీయ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ తో పాటు పలువురు రంగ నరేష్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించి



జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగ నరేష్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి తనకు ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# నమిలలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు....

బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు.....

రాజాపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం నమిల గ్రామంలో బెల్ట్ షాపులు బార్లను తలపిస్తున్నాయి. 24 గంటలు మందుబాబులకు మద్యాన్ని అందుబాటులో ఉంచుతూ యువతను మద్యానికి బానిసను చేశారు. దీంతో గ్రామంలో ఒకింత ఇబ్బందికర వాతావరణం నిత్యం నెలకొంటుంది. ఈ విషయం ఎక్సైజ్ పోలీసుల కు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడి మద్యం విక్రయాలతో కొన్ని అనవసరమైన తగాదాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేసి వారిపై కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావులేదు

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### పారదర్శక ఎన్నికలే లక్ష్యంగా పీఓలు, ఏపీఓలకు దిశానిర్దేశం

### మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సిబ్బంది అత్యంత పారిదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని ప్రొసీడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఆఫీసర్లకు,శిక్షణా నిర్వహణలో భాగంగా దిశా నిర్దేశం చేసిన నందికొండ మున్సిపల్ కమిషనర్ మరియు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం పైలాన్ కాలనీ ఎస్వీఆర్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులలో ఆయన పాల్గొని,సిబ్బందికి విధివిధానాలపై కఠిన ఆదేశాలు జారీ చేశారు,అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఓటును నిష్పక్షపాతంగా నమోదు చేయాలి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా,ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే పోలింగ్ కేంద్రాలను నిర్వహించాలి పోలింగ్ ప్రారంభానికి ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, సక్రమంగా ఉందని నిర్ధారించు కున్నాకే అసలు ఓటింగ్ను ప్రారంభించాలి.ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో టీఓటీ దేవేందర్ ఈవీఎంల పనితీరు,కంట్రోల్ యూనిట్ మరియు బ్యాలెట్ యూనిట్ కనెక్షన్లపై సిబ్బందికి ప్రత్యక్షంగా డెమో ఇచ్చి వివరించారు,ఈ శిక్షణా





తరగతుల్లో మున్సిపల్ కమిషనర్ తో పాటు పెద్దవూర ఎంఈఓ రాము,టీఓటీ దేవేందర్,ఎన్నికల సిబ్బంది మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళి శాఖ కమిషనర్ ను కలిసిన రఘునాథపురం పద్మశాలీ నాయకులు

**రాజాపేట, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**

త్రిప్టు పథకం మే 2025 ముగిసిందని త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం వెంటనే ప్రారంభించాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ పద్మశాలీలు కోరారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి జిల్లా రాష్ట్ర నాయకులు గురువారం నాంపల్లి లోని హ్యాండ్లూమ్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన చేనేత పవర్లూమ్స్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ పాల్గొని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన చేనేత పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శైలజ రామయ్యర్ కి రఘునాథపురం మాజీ సర్పంచ్ యాదాద్రి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్,పవర్ లూమ్స్ త్రిప్ట్ పథకం సమస్య గురించి చేనేత పవర్ లూమ్స్ కార్మికుల రుణమాఫీ ఉచిత కరెంటు గురించి వినతి పత్రం అందజేసారు. పవర్లూమ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిప్ట పథకం మే 2025 ముగిసిందిని,త్రిఫ్ట్ పథకం ముగిసి 10 నెలలు అవుతున్న ఇంకా ప్రారంభం కాలేదని త్రిఫ్ట్ పథకం ప్రారంభం చేసే విధంగా చేనేత జౌళిశాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే తిరిగి త్రిఫ్ట్ పథకం ప్రారంభించాలని కోరారు.త్రిఫ్ట్ పథకం చేనేత కార్మికులకు 8% డిపాజిట్ చేస్తే వారి ఖాతాకు ప్రభుత్వం16% జమ చేయుచున్నది. 1200 జమ చేస్తే 2400 ఇస్తుంది.అదే మాదిరిగా పవర్లూమ్ వారికి జమ చేయాలని కోరారు .అదేవిధంగా

ఇరా లో మగ్గాలకు ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని,ఏప్రిల్ ఒకటి నుంచి ఈ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయించిందని,హైశీడ్లూమ్స్ ( మగ్గం)కు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల ఫ్రీ కరెంటు ఇవ్వనుందని, తమిళనాడులో మర మగ్గాలకు750 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నారని, తెలంగాణలో కూడా ప్రభుత్వం అమలు చేయాలని చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి పై సమస్యలు చేనేత మంత్రి తో చర్చించి అతి త్వరగా అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ నేత, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ నేత, నాయకులు గొట్టిపాముల సిద్ధిరాములు నేత, రేగొండ వెంకటేష్ నేత, గోలి కిరణ్ కుమార్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన డి.ఎస్.పి

**శాంతియుత ఎన్నికలే మా ధ్యేయం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,అత్యంత కట్టుదిట్టమైన



భద్రత మధ్య ఎన్నికలు నిర్వహిస్తామని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు స్పష్టం చేశారు.గురువారం నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్ తో కలిసి హిల్ కాలనీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల కేంద్రాలను,భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు చేశారు,అనంతరం డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ఎన్నికల సామగ్రి,బ్యాలెట్ బాక్సుల భద్రతే మా మొదటి ప్రాధాన్యత స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నాం 24 గంటల పాటు సీసీ కెమెరాల నిఘా ఉండటంతో పాటు,పోలీసులతో పహారా నిర్వహిస్తున్నామన్నారు,సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి,అక్కడ అదనపు బలగాలను మోహరిస్తాం ఓటర్లు ఎటువంటి భయం లేకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలి అక్రమాలకు పాల్పడినా,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం, కమిషనర్‌తో సమన్వయం పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి గారితో చర్చించిన డి.ఎస్.పి భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో నాగార్జునసాగర్ సీఐ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాబార్డ్ వారి సౌజన్యంతోఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం.....

**మోతె ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి):**

నాబార్డ్ వారి సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉర్లుగొండ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని అన్నారి గూడెం గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజలను ఉద్దేశించి బ్యాక్ మేనేజర్ గారు మాట్లాడుతూ.... బ్యాంకు సంబంధించిన ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రధానమంత్రి సురక్ష బీమా ఏపీ వై స్కీముల గురించి వివరించడం జరిగింది మహిళా సంఘాల గురించి వివరించడం జరిగింది.అలాగే సైబర్ నేరాల గురించి,దాని వల్ల జరిగే నష్టాలు ప్రజలకు జానపద మ్యాజిక్ షోలు చేసి సైబర్ వాళ్ళు చేసే నష్టాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో బ్యాంక్ మేనేజర్ ఎస్ శంకర్ ఫీల్ ఆఫీసర్ జి రాంబాబు ఎండి వహీద్ గ్రామ సర్పంచ్ శీను గారు విభూతి మీది విభూతి బ్రదర్ కళా జాతర బి శాంతారాం వి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సంస్థాన్ లో.. ఉచిత డెంటల్ హెల్త్ క్యాంప్

**ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి) : మంచి కంటి మల్టీ స్పెషాలిటీ దంత వైద్య నిపుణుల సేవలను వినియోగించుకోవాలని సంస్థాన్



నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. మాజీ ఎంపీపీ దిగవంగత మంచి కంటి జనార్ధన్ జ్ఞాపకార్థం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం ఉచిత డెంటల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ అత్యంత విలువైన వైద్య నిపుణులు యంత్రాలతో ఉచిత క్యాంపు నిర్వహించడం అర్హనీయమన్నారు. వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మంచి కంటి వెంకటేష్, మంచి కంటి రాజేశ్వరి, గుప్తా శశిధర్ రెడ్డి, పాల్గొన్, డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచులు దేశాడి నరేందర్ రెడ్డి కొండ్రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సూరపెల్లి వెంకటేష్, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ ఎంపీటీసీ బచ్చుగొని గాలయ్య, నాయకులు ఉప్పల నాగరాజు రాచకొండ రమేష్ గునిగంటి రాజు మారగోని శంకర్ వర్తుల మురళి కొండ నవీన్ ఈసం శివకుమార్ హర్షద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ వ్యాపారవేత్త మంచి కంటే భాస్కర్ ను సర్పంచ్ సన్మానించారు.

# ఎన్నికల్లో ఖర్చులపై అభ్యర్థులకు అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్న వేళ మిర్యాలగూడ పట్టణంలో గురువారం మున్సిపాలిటీ సమీపంలోని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్





భవనం నందు సహా ఎన్నికల అధికారి మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు స్వతంత్ర అభ్యర్థులుగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నిర్వహణ ఖర్చులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ ఏ కార్యక్రమానికి ఎంత ఖర్చవుతుంది, వాటిని ఎలా నమోదు చేయాలి, ప్రభుత్వానికి వివరాలతో కూడిన లెక్కలు ఎలా అందజేయాలి అనే అంశంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ అబ్జర్వర్ రమేష్, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ వెంకట ఆదిత్య, పోటీలో పాల్గొన్న వివిధ పార్టీల, ఇండిపెండెంట్‌అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్నవారు 6నుండి 9 వరకు ఓటు హక్కు వినియెగించుకోండి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05,( ప్రజాజ్యోతి ):**

మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఈనెల 6 నుండి 9 వరకు పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ గురువారం కోరారు. ఓటర్ కార్డును, డ్యూటీ కార్డు జిరాక్స్ ప్రతులను జతచేసి ఫామ్ -12 పూర్తి చేసి, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహించే వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఆత్మకూర్ టీజీబీ బ్యాంకులో సిబ్బంది నిర్లక్ష్యం -- చిన్న వ్యాపారవేత్తకు తీవ్ర అవమానం

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు గ్రామంలో ఉన్న టీజీబీ బ్యాంకులో ఈరోజు బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మరోసారి వెలుగులోకి వచ్చింది. ప్రింట్ అవుట్ అవసరంతో బ్యాంకుకు వెళ్లిన ఒక చిన్న వ్యాపారవేత్తను సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకుండా కౌంటర్ల మధ్య తిప్పి తీవ్ర అసౌకర్యానికి గురి చేసిన ఘటన సంచలనం కలిగిస్తోంది. నెంబర్--1 కౌంటర్‌లో ఉన్న ఆఫీసర్‌ను అడగగా "నన్ను అడగకండి" అంటూ నిర్దాక్షిణ్యంగా సమాధానం ఇచ్చారని బాధితుడు తెలిపారు. అనంతరం నెంబర్--2 కౌంటర్‌లోని లేడీ ఆఫీసర్ వద్దకు వెళ్లగా, అక్కడ కూడా బాధ్యత తీసుకోకుండా మరో కౌంటర్‌కు పంపించారని చెప్పారు. ప్రింట్ అవుట్ ఎక్కడ తీస్తారో స్పష్టంగా చెప్పాల్సిన సిబ్బంది, ఒకరి మీద ఒకరు బాధ్యత నెట్టేసుకుంటూ కస్టమర్‌ను అక్కడ ఇక్కడ తిప్పారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరకు ప్రింట్ తీసే ఆఫీసర్ ఏ రాలేదని చెప్పి ముందుగా సమాచారం ఇవ్వకుండా కస్టమర్‌ను బకరా చేసినట్టుగా పంపించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై బ్యాంకు మేనేజర్‌ను కలవడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరని తెలిపారు. మేనేజర్ లేకపోవడాన్ని కారణంగా చూపుతూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు సిబ్బంది కస్టమర్లతో కనీస మర్యాద పాటించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా చిన్న వ్యాపారవేత్తల సమయాన్ని వృథా చేయకుండా బాధ్యతాయుతంగా స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ ఘటనపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

# 8వ వార్డులో హోరెత్తిన ప్రచారం

**దేవళ్ళ శివపార్వతి గెలుపు కోసం ఇంటింటికీ కాంగ్రెస్**

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.గురువారం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దేవళ్ళ శివపార్వతి తన మద్దతుదారులతో కలిసి వార్డులో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు,అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభం ప్రచారానికి ముందు శివపార్వతి తన భర్త సుబ్బారావుతో కలిసి స్థానిక అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు రాబోయే ఎన్నికల్లో విజయం చేకూరాలని,వార్డు ప్రజలందరికీ మేలు జరగాలని మొక్కులు చెల్లించుకున్నారు,అనంతరం డప్పు చప్పుళ్లు,కార్యకర్తల నినాదాల మధ్య ప్రచారం ప్రారంభమైంది,ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ,స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న శివపార్వతి,కాంగ్రెస్ పార్టీ హయాంలో జరగబోయే అభివృద్ధి పనులను వివరించారు.వార్డు అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించి,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కీలక



నాయకులు,నవరాజ్,దేవాలయం చైర్మన్ దేవళ్ళ సైదేశ్వర్ రావు,వైస్ చైర్మన్ భాను,ముఖ్య నాయకులు రాంబాబు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని శివపార్వతికి తమ మద్దతు ప్రకటించారు.

# ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్**

**నల్లగొండ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది ? లేనిది? పాఠశాల హెడ్మాస్టర్, అలాగే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



కిచెన్ షెడ్ కు రేకులు కావాలని వంట సిబ్బంది హెడ్మాస్టర్ కోరిన కోరిక మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా తీర్మానం చేయించి అంచనాలు పంపించాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న బాలికల టాయిలెట్స్ ను పరిశీలించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవాలని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధనకు కృషి చేయాలని చెప్పారు. కొందరు విద్యార్థులు యూనిఫార్మ్ ధరించకపోవడంపై కారణాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రతి విద్యార్థి పాఠశాలకు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి రావాలని చెప్పారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ భూభారపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా 130 వ సర్వే నంబర్ లో దరఖాస్తుదారు వతులోతు భాష పొలాన్ని తనిఖీ చేశారు. నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించి వివరాలు పంపాలని తహసీల్దార్ ను ఆదేశించారు. పాత పట్టాదారు పాసుపుస్తకం లో పేరు ఉండి ఆన్లైన్లో కొత్త పాస్ పుస్తకం లోకి ఎక్కించేందుకు గాను జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే అనుమతించారు.జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ వి.రాగ్యానాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి

**7వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**కాంగ్రెస్ అభ్యర్థి మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు ఇంటింట ప్రచారం**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**

పుట్టిన గడ్డ నా వార్డు ప్రజలే నా కుటుంబం, వారి సమస్యలే నా సమస్యలుగా భావించి అభివృద్ధి చేస్తాను నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి,అని 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మైలపల్లి జానకి



వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు, గురువారం పైలాన్ కాలనీ ఏడవ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆమె వార్డు ప్రజల కష్టాలు నా కళ్లారా చూస్తున్నా అని పేర్కొన్నారు అనంతరం మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా నేను ప్రతి ఇంటికి వెళ్తున్నప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధగా ఉంది,7వ వార్డు అభివృద్ధిలో వెనుకబడిపోయింది వీధి దీపాలు లేక రాత్రివేళల్లో మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారు, నేను గెలిచిన వెంటనే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో వార్డులో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాను,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరేలా చూసే బాధ్యత నాది అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు,రేషన్ కార్డులు అందేలా చూస్తాను ఓట్లు వేయించుకుని వెళ్ళిపోయే వ్యక్తిని కాదు నేను మీ కష్టాల్లో సుఖాల్లో తోడుండే మీ ఇంటి ఆడబిడ్డను ఏ అవసరం వచ్చినా 24 గంటలు మీకు అందుబాటులో ఉంటాను,మార్పు రావాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్, అక్బర్,పట్టణ మాజీ అధ్యక్షుడు జయరాం, వేణు,స్థానిక మత్స్యకారుల నాయకులు దేవుడు,నాగరాజు, వెంకటేశ్వర్లు, తాతారావు,శ్రీను,రామలక్ష్మి,అమ్మాజీ,తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కు బిగ్ షాక్





**హాలియా,ఫిబ్రవరి5(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. 5వ వార్డు కి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గురువారం రాత్రి ఆ పార్టీకి రాజీనామా చేసి 5వ వార్డు అభ్యర్థి కరుణా సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హాలియాలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారికి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కుందూరు రాజేందర్ రెడ్డి,వెంపటి శ్రీనివాస్, చల్లా మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో పులి సంచారం..

మహారాష్ట్ర నుంచి సిద్దిపేట జిల్లా మీదుగా యాదాద్రి జిల్లాకు వచ్చిన పులి

పులిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్న అధికారులు

జనగామలో పులి సంచారం లేదని స్పష్టం చేసిన పోలీసులు

యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది. మహారాష్ట్ర అడవుల నుంచి ఈ పెద్దపులి వచ్చిందని అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ ప్రాంతంలో కనిపించిన పులి సంచారం, ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలకలం రేపుతోంది. గత ఇరవై రోజుల్లో ఈ పులి పలు లేగదూడలను చంపింది. రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, గుండాల, తుర్కపల్లి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. మూటకొండూరు మండలంలో పులి ఆనవాళ్లను గుర్తించారు. రాత్రి మండలంలోని అనంతారంలో ఒక లేగదూడను చంపేసింది. మహారాష్ట్ర అడవుల్లో నుంచి తెలంగాణలోకి వచ్చినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. కాగా, ఈ పులిని జాడను గుర్తించేందుకు ఆదిలాబాద్ నుంచి అనిమల్ ట్రాకర్స్ వచ్చినట్లు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నిన్న తెలిపారు. ఈ పులి యాదాద్రి భువనగిరి నుంచి తిరిగి వెనక్కి వెళుతున్నట్లుగా అర్థమవుతోందని అన్నారు.

# పులి జాడలతో జనం బెంబేలు

## అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**జనగామ,**

పెద్దపులి సంచారం ఇప్పుడు మూడు జిల్లాల వాసులను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు ఆటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో ఆధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి పులి పాదముద్రలను సేకరించారు. వ్యవసాయ బావుల ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండోచ్చని కావున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన పెద్దపులి వరుస గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా ఈ పులి యాదాద్రి భువనగిరి(జజీటజీటసతి ఃఠబీలజీనిజీణతిసతి) జిల్లా రాజపేట మండలం బసంతపూర్ సమీపంలో ఓ లేగదూడపై దాడి చేసి చంపేసినట్లు అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, తాజాగా జనగామ జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ పరిసరాల వైపు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా గుర్తించారు. ఘటనా స్థలాల్లో అటవీ శాఖ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. పులి ప్రయాణించే మార్గాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి సంచారం కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ఫోన్ బ్లాక్ చేయడంపై ఆగ్రహం

## ప్రియుడిని కిరాతకంగా చంపిన ప్రియురాలు

**రాయపూర్,**

ప్రియుడు తన ఫోన్ నెంబర్ బ్లాక్ చేశాడన్న కోపంతో ఓ యువతి దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి చంపేసింది. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బిలాస్‌పూర్‌కు చెందిన 25 ఏళ్ల కమ్తా ప్రసాద్ సూర్య వంశీ హోటల్‌లో సర్వర్‌గా పని చేస్తున్నాడు. తన స్నేహితులతో కలిసి హోటల్‌కు దగ్గరలో ఇళ్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆరు నెలల క్రితం అతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో 22 ఏళ్ల రోషిణి సూర్యవంశీతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది. కలిసి తిరిగే వారు.. ఫోన్‌లో గంటలు, గంటలు మాట్లాడుకునే వారు. అయితే, గత మూడు రోజుల నుంచి ప్రసాద్ వింతగా ప్రవర్తించటం మొదలెట్టాడు. రోషిణి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేశాడు. దీంతో రోషిణి తీవ్ర ఆగ్రహానికి గురైంది. అతడు వేరే అమ్మాయితో తిరుగుతున్నాడేమోనన్న అనుమానం వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం కత్తి తీసుకుని ప్రసాద్ ఉండే ఇంటి దగ్గరకు వెళ్లింది. ప్రసాద్ తలుపు తెరవగానే అతడి మొబైల్ ఫోన్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. అతడు ఇందుకు ఒప్పుకోలేదు. ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. కట్టలు తెంచుకున్న కోపంతో రోషిణి ప్రసాద్‌పై కత్తితో దాడి చేసింది. నేరుగా అతడి గుండెపై పొడిచింది. ప్రసాద్ గట్టిగా అరవటంతో లోపల ఉన్న ఫ్రెండ్ బయటకు వచ్చాడు. ప్రసాద్ నేలపై రక్తపు మడుగులో పడిపోయి ఉన్నాడు. ఆ ఫ్రెండ్ వెంటనే ప్రసాద్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రసాద్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితురాలు రోషిణిని అరెస్ట్ చేశారు. పోలీస్ అధికారి మాట్లాడుతూ.. 'ఆ యువతి మృతుడి ఇంటికి వచ్చింది. అతడి ఫోన్ ఇవ్వమని డిమాండ్ చేసింది. గొడవ సందర్భంగా కత్తితో అతడి గుండెపై పొడిచింది. అతడు అక్కడికక్కడే చనిపోయాడు' అని తెలిపారు. కాగా, బీజేపీ నాయకుడు, జిల్లా పంచాయత్ ప్రెసిడెంట్ రాజేష్ సూర్యవంశీకి ప్రసాద్ మేనల్లుడని తెలుస్తోంది.

# ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

## నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ,**

పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడడ౼నున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

## తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చ

## వైకాపా కుట్ర రాజకీయాలను తిప్పికొట్టడంపై దృష్టి

**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది.